E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

22-04-2025 సోమవారం | పేజీలు–6 | హైదరాబాద్ | ekaburu.com



3లో

మద్యం ప్రియులకు షాక్, నేటి నుంచి మొదలు, 22 ఏళ్ల తర్వాత

# బ్యానర్ తొలిగింది.. భేరం కుదిరిందా....?

పోలీసు బందోబస్తు మధ్య నాటి సీజ్ దృశ్యాలు (ఫైల్)



అక్రమ భవనాల సీజ్ తాళాలు మాయం





సిద్దిఖ్ నగర్ 40ఫీట్ల దారిలో సీజ్ చేసిన భవనం (నాడు - నేడు)





నిర్మాణం పూర్తయిన అధికారులు సీజ్ చేసిన భవనం

- సిద్దిఖ్ నగర్ లో గృహ ప్రవేశాలు జరుగుతున్న 'సీజ్' చేసిన భవంతులు
- పలు అక్రమ భవనాల్లో ఇప్పటికే కొలువుదీరిన హాస్టళ్లు
- సీజ్ భవనాల్లో జోరుగా కొనసాగుతున్న పనులు
- జిహెచ్ఎంసి 'సీజ్' డ్రామా రక్తికట్టిందంటున్న స్థానికులు



సీజ్ చేసిన భవనం నిర్మాణం పూర్తి (నాడు - నేడు)

2లో

ఈ కబరు, శేరిలింగంపల్లి



సీజ్ భవనాల్లో చెత్తకు చేరిన బ్యానర్లు



# తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు జపాన్ వ్యాపారవేత్తలకు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం..

- తెలంగాణ – తొలి భారత రాష్ట్రంగా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పాల్గొనింది.
- జపాన్ కంపెనీలకు హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముఖ్యమంత్రి ఆహ్వానం.
- ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ రంగాలకు అనువైన వాతావరణం.
- ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ' ఏర్పాటు.
- 30వేల ఎకరాల్లో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం, మారుబెని కార్పొరేషన్‌తో భాగస్వామ్యం.

2లో



# ఒసాకా ఎక్స్‌పోలో

## తెలంగాణ పెవిలియన్ ప్రారంభం

**ఈ కబురు:** ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్‌పో 2025 వేదికగా తెలంగాణ రాష్ట్రం గొప్ప గౌరవాన్ని సంతరించుకుంది. జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ఈ ఎక్స్‌పోలో భారత పెవిలియన్‌లో భాగంగా ఏర్పాటైన తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కలిసి ప్రారంభించారు.

ప్రతి ఐదేళ్లకోసారి నిర్వహించే ఈ ఎక్స్‌పోలో భారతదేశం నుంచి తొలి రాష్ట్రంగా తెలంగాణ పాల్గొనడం విశేషంగా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు, వ్యాపారవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు ఈ ఎక్స్‌పోలో పాల్గొంటున్నారు. తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సంస్కృతిక వైవిధ్యం, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక వాతావరణం, సాంకేతిక పురోగతి, సంప్రదాయ కళలు మరియు పర్యాటక ప్రదేశాలను ఆకర్షణీయంగా ప్రదర్శించారు.

ఈ వేదిక ద్వారా తెలంగాణ రాష్ట్రం అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, సాంస్కృతిక సహకారాన్ని కూడా పెంపొందించేందుకు ముందడుగు వేసింది.

ప్రపంచవ్యాప్తంగా తరలివచ్చే సందర్శకులకు తెలంగాణ విశిష్టతను చాటేందుకు ఇది గొప్ప అవకాశంగా మారింది.

### సొంతగడ్డపై చిత్తుగా ఓడిన కోల్‌కతా.. గుజరాత్‌కు ఆరో విజయం



6లో

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

## ఈస్టర్ తర్వాత రోజే విషాదం

2లో

కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ నేడు తుదిశ్వాస విడిచారు.

నెరవేరని చిరకాల కోరిక.. భారత్‌తో పోప్ ఫ్రాన్సిస్ అనుబంధం ఇలా..!

భారత్‌ను సందర్శించాలనే పోప్ ఫ్రాన్సిస్ చిరకాల కోరిక నెరవేరలేకపోయింది.





### బిహార్‌లో 'ఐఐటీ విలేజ్'.. జేఈఈ మెయిన్‌లో 40 మందికి పైగా ఉత్తీర్ణత

పత్వాటోలీ నుంచి జేఈఈ మెయిన్‌లో 40 మందికి పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం ఆశ్చర్యపరుస్తోంది.

3లో

## ప్రధాని మోదీతో అమెరికా ఉపాధ్యక్షుడు

# జేడీ వాన్స్ భేటీ

**అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేడు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు.**



**ఈ కబురు:** భారత పర్యటనకు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేడు దిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరునేతలు ద్వైపాక్షిక సంబంధాలు, వివిధ రంగాల్లో పురోగతిని సమీక్షించారు. వాణిజ్యం, ఇంధనం, వ్యూహాత్మక సాంకేతికతలు తదితర అంశాలపై చర్చించారు. రెండు దేశాల ప్రజల సంక్షేమంపై దృష్టి సారిస్తూ.. పరస్పర ప్రయోజనకరమైన భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చల్లో పురోగతిని ఇరు నేతలు స్వాగతించినట్లు అధికారిక ప్రకటన వెలువడింది.

వాన్స్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోదీ ఫిబ్రవరిలో చేపట్టిన తన అమెరికా పర్యటనను గుర్తుచేసుకున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సానుకూల చర్చలు జరిపినట్లు తెలిపారు. ఆయన భారత పర్యటన కోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. చర్చల అనంతరం వాన్స్ కుటుంబానికి, అమెరికా ప్రతినిధులకు ప్రత్యేక విందు ఇచ్చారు. ఇదిలా ఉండగా.. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో పాటు ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉన్నారు.

సోమవారం ఉదయం దిల్లీలో దిగిన జేడీ వాన్స్ దంపతులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాన్స్ పిల్లలు మీడియా దృష్టిని ఆకర్షించారు. కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మీరాబెల్ భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు. అనంతరం వారు దిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. ట్రంప్ టారిఫ్ దూకుడు వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# బ్యానర్ తొలిగింది.. భేరం కుదిరిందా..?



పోలీసు బందోబస్తు మధ్య నాటి సీజ్ దృశ్యాలు (ఫైల్ )



అక్రమ భవనాల సీజ్ తాళాలు మాయం





సిద్ధిఖ్ నగర్ 40ఫిట్ల దారిలో సీజ్ చేసిన భవనం (నాడు - నేడు)



సీజ్ చేసిన భవనం నిర్మాణం పూర్తి (నాడు - నేడు)



నిర్మాణం పూర్తయిన అధికారులు సీజ్ చేసిన భవనం



సీజ్ భవనాల్లో చెత్తకు చేరిన బ్యానర్లు

**ఈ కబురు, శేరిలింగంపల్లి :** బ్యానర్ తొలిగింది... భేరం కుదిరిందా... ఇదే ప్రశ్న ఇప్పుడు గచ్చిబౌలి సిద్ధిఖ్ నగర్ వాసులు జీహెచ్ఎంసీ అధికారులను ప్రశ్నిస్తున్నారు. నాలుగు నెలల క్రితం ఎంతో హడావిడీ చేసి, ఆర్భాటంగా సిద్ధిఖ్ నగర్ లో చేపట్టిన అక్రమ భవనాల సీజ్ డ్రామా రక్తికట్టిందని, గ్రేటర్ జీహెచ్ఎంసీ అధికారుల పనితనానికి సిద్ధిఖ్ నగర్ అక్రమ భవనాల సీజ్ వ్యవహారం మచ్చుతునకగా నిలుస్తుందని చమత్కరిస్తున్నారు. సరిగ్గా నాలుగు నెలల క్రితం గచ్చిబౌలి సిద్ధిఖ్ నగర్ లో అక్రమ భవనాలను గుర్తించి శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ప్లనింగ్ అధికారులు సీజ్ చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా, అనుమతికి మించి అంతస్థుల నిర్మాణం చేస్తున్న భవనాలను పది రోజుల సర్వే నిర్వహించి మరీ గుర్తించిన అధికారులు, సదరు భవనాలను సీజ్ చేయడం గ్రేటర్ హైదరాబాద్లోనే సంచలనంగా మారింది. సిద్ధిఖ్ నగర్, అంజయ్యనగర్ లలో నిర్మాణంలో ఉన్న మొత్తం 22 భవనాలను నాడు సీజ్ చేసిన అధికారులు, వాటికి తాళాలు వేసి, సీజ్ చేస్తున్నట్లు బ్యానర్లు కట్టారు. కానీ నెలల వ్యవధిలోనే సదరు సీజ్ చేసిన భవనాలు నిర్మాణాలు పూర్తి చేసుకొని, వ్యాపార కేంద్రాలుగా మారాయి. శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారుకు కొమ్ముకాయడం, సీజ్ చేసిన భవనాల్లో పనులు చేపడుతున్నా పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం పలు భవనాల్లో హాస్టళ్లు వెలువగా, మరికొన్ని భవనాలు నిర్మాణం పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలకు సిద్ధమయ్యాయి.

## సరిగ్గా నాలుగు నెలల క్రితం సీజ్...

గచ్చిబౌలి సిద్ధిఖ్ నగర్ లో ఓ బహుళ అంతస్థుల భవన నిర్మాణం కోసం తీసిన సెల్లార్ తవ్వకం కారణంగా పక్కనే ఉన్న ఐదంతస్థుల భవనం గత సంవత్సరం నవంబరు 19వ తేదీన పక్కకు ఒరిగిపోయింది. భవనంలో ఉన్న వారికి, చుట్టు ప్రక్కల భవనాలకు ప్రమాదకరంగా మారిన ఈ భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, భారీ యంత్రాంగం, భారీ ఖర్చుతో నేలమట్టం చేశారు. భవనం కూల్చివేత సమయంలో ఫైరింజన్ వెళ్లేందుకు.. జెసిబి తిరిగేందుకు.. కనీసం జీహెచ్ఎంసి అధికారుల కార్లు ప్రయాణించే రహదారులు సైతం సిద్ధిఖ్ నగర్ లో లేకపోవడం, ఇరుకు సందుల మధ్య ఏకంగా ఆరు, ఏడు అంతస్థుల భవంతులు, హాస్టళ్లు కొనసాగుతున్నట్లు గుర్తించిన అధికారులు, సిద్ధిఖ్ నగర్ మీద దృష్టి పెట్టారు. భవనం కూల్చివేత అనంతరం పది రోజుల పాటు శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ యంత్రాంగం మొత్తం ఇక్కడే తిష్టవేసి, సిద్ధిఖ్ నగర్ బస్తీలో ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా, కనీస సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న 22 భవనాలను జీహెచ్ఎంసీ అధికారులు డిసెంబరు 21వ తేదీన సీజ్ చేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య సదరు భవనాలకు తాళాలు వేసి సీజ్ చేసిన అధికారులు, అక్రమ భవనాలకు సీజ్ బ్యానర్లు కట్టారు. ఈ విషయం నాడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది.

## గృహ ప్రవేశాలు... వ్యాపార కేంద్రాలు...

నాలుగు నెలల క్రితం జీహెచ్ఎంసీ అధికారులు ఆర్భాటంగా సీజ్ చేసిన భవనాలు నేడు నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు సైతం జరిగిపోతున్నాయి. పేరుగొప్పగా అధికారులు సీజ్ చేసి వేసిన తాళాలను పగులగొట్టిన అక్రమ నిర్మాణదారులు, యదేచ్ఛగా నిర్మాణ పనులు పూర్తి చేశారు. నిర్మాణం పూర్తయిన భవనాలకు అంగరంగ వైభవంగా గృహప్రవేశాలు నిర్వహించారు. పలు భవనాలను హాస్టళ్లు, వ్యాపార కేంద్రాలకు అద్దెలకు ఇవ్వగా, ప్రస్తుతం వాణిజ్య కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మరికొన్ని భవనాల్లో నేటికి పనులు కొనసాగుతున్నాయి. సీజ్ చేసిన బ్యానర్లు సైతం సదరు భవనాల్లో కింద పడవేసి దర్శనం ఇస్తుండడం కొసమెరుపు. ఇంత జరుగుతున్నా శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. సీజ్ చేసిన అక్రమ భవనాల యజమానులతో శేరిలింగంపల్లి సర్కిల్ కు చెందిన అధికారులు భేరం కుదుర్చుకోవడం కారణంగానే యదేచ్ఛగా నిర్మాణాలు సాగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే ఇంత జరిగినా జీహెచ్ఎంసీ యంత్రాంగం పట్టించుకోకపోవడం అధికారుల పాత్రపై అనుమానాలు కగిలిస్తుంది.

## సీజ్ భవనాలకు మౌలిక వసతులు ఏలా...

కాగా జీహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలుగా గుర్తించి, జీహెచ్ఎంసీ యాక్ట్ సెక్షన్ 461ఏ కింద సీజ్ చేసిన భవనాలకు పలు విభాగాల అధికారులు మౌలిక వసతులు ఏ విధంగా అందజేస్తున్నారో, సరఫరా కనెక్షన్లు ఏ విధంగా ఇస్తున్నారో మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే అక్రమ భవనాలు సక్రమంగా ఏ విధంగా మారాయో అధికారులే చెప్పాలి. రెసిడెన్షియల్ భవనాల్లో కమర్షియల్ హాస్టళ్లు వెలుస్తున్నా, వాణిజ్య కార్యకలాపాలకు వాడుతున్నా ఫైర్ సేఫ్టీ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. సీజ్ చేసిన అక్రమ నిర్మాణాలకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, మీటర్లు మంజూరు చేయడం శోచనీయం. దీంతో పాటు మంచినీటి సరఫరా కనెక్షన్లు ఇవ్వడం, ఓ జీహెచ్ఎంసీ శాఖ అక్రమ భవనాలంటూ సీజ్ చేస్తే, మరో జీహెచ్ఎంసీ శాఖ ట్యాక్సులు వసూలు చేయడం కొసమెరుపు.



పోలీసు బందోబస్తు మధ్య నాటి సీజ్ దృశ్యాలు (ఫైల్ )



సీజ్ భవనాల్లో చెత్తకు చేరిన బ్యానర్లు

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత ఈస్టర్ తర్వాత రోజే విషాదం

**కబురు:**కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు.

ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు.

ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. ఆయన్ను ప్రజల పోప్ అంటారు. తరచూ సామాజిక అంశాలపై కూడా ఆయన వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు.

మరణానికి కొన్ని గంటల ముందు కూడా..

పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు.

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు.

ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ప్రముఖుల సంతాపం..

"పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవి" జేడీ వాన్స్ (అమెరికా ఉపాధ్యక్షుడు)

"పోప్ ఫ్రాన్సిస్ మరణం చాలా బాధాకరం. మిలియన్ల మంది కరుణ, మానవత్వం, ఆధ్యాత్మిక ధైర్యానికి ప్రతీకగా గుర్తుండిపోతారు. చిన్న వయసు నుంచే ఆయన క్రీస్తు ఆశయాల కోసం పనిచేశారు. పేదలు, విధివంచితుల కోసం ఆయన సేవలు చేశారు. బాధితుల్లో ఆయన ఆశ అనే స్ఫూర్తిని రగిలించారు. నేను ఆయనతో భేటీ అయినప్పుడు.. అన్నివిధాలా, సమ్మిళిత అభివృద్ధి విషయంలో నిబద్ధత నన్ను ప్రభావితం



చేసింది. భారత ప్రజలపై ఆయన అభిమానం ఎంతో విలువైంది" నరేంద్ర మోదీ (భారత ప్రధాని)

"నేడు పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసింది. ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ (ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు)

"పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత" ప్రియాంకా గాంధీ వాద్రా (లోక్‌సభ ఎంపీ, కాంగ్రెస్ నేత)

"పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం" తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

"పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా" ఏపీ సీఎం చంద్రబాబు

**నెరవేరని చిరకాల కోరిక.. భారత్‌తో పోప్ ఫ్రాన్సిస్ అనుబంధం ఇలా..!**

క్యాథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూసిన విషయం తెలిసిందే. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. పోప్ మృతిపై ప్రధాని మోదీ సహా అనేక మంది నేతలు, క్రైస్తవ ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. భారత్‌తో ఆయన అనుబంధాన్ని గుర్తుచేసుకుంటే.. అది పలు సవాళ్లు, ఆశల మిశ్రమంగా సాగింది. మన దేశాన్ని సందర్శించాలనే ఆయన చిరకాల కోరిక మాత్రం నెరవేరకుండానే ఆయన నిష్క్రమించడం బాధాకరం.

**పలువురికి 'సెయింట్' హోదా**

పోప్ ఫ్రాన్సిస్ పలువురు భారత క్యాథలిక్ మతాచార్యులకు సెయింట్‌హుడ్ హోదా కల్పించి.. సంబంధిత విశ్వాసులకు గర్వించదగ్గ క్షణాలను అందించారు. 2014లో ఫాదర్ కురియకోస్ ఎలియాస్ ఛావరా, సిస్టర్ యుఫ్రసియా ఏళువత్తింగల్, 2019లో నన్ మరియం థ్రెసియాకు, 2022లో దేవసహాయం పిళ్లైకు ఈ హోదా ప్రకటించారు. దైవదూతగా గుర్తింపు పొందిన తొలి భారతీయ సామాన్యుడిగా దేవసహాయం చరిత్రలో నిలిచిపోయారు.

**కార్డినల్‌గా జార్జి జాకబ్**

గతేడాది డిసెంబర్‌లో రోమ్‌లోని సెయింట్ పీటర్స్ బసిలికాలో నిర్వహించిన కార్యక్రమంలో.. భారత క్రైస్తవ మతాచార్యుడు జార్జ్ జాకబ్ కువాకడ్‌కు కార్డినల్‌గా పదోన్నతి కల్పించారు. జార్జి జాకబ్‌కు ఈ హోదాను, దీనికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని ప్రదానం చేశారు. కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ నేతృత్వంలోని ప్రభుత్వ బృందం ఈ కార్యక్రమానికి హాజరైంది. వేడుకకు ముందు పోప్ ఫ్రాన్సిస్‌తో సమావేశమైంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు తదితరులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే భారత్‌లో కార్డినల్ హోదా కలిగిన వారి సంఖ్య ఆరుకు పెరిగింది.

2020 నుంచి పోప్ ఫ్రాన్సిస్ అంతర్జాతీయ ప్రయాణాలను జార్జ్ జాకబ్ కువాకడ్ నిర్వహిస్తున్నారు. 2025 అనంతరం ఆయన భారత్‌ను సందర్శించే అవకాశం ఉందని పదోన్నతి సమయంలో ఆయన వెల్లడించారు. అయితే, అంతకుముందు కూడా ఆయన భారత్‌కు వచ్చే అవకాశం లేకపోలేదన్నారు. కానీ, భారత్‌ను సందర్శించకుండానే పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూశారు.

పోప్ ఫ్రాన్సిస్ సమయంలోనే.. కేరళలోని సైరోమలబార్ చర్చికి సంబంధించి ప్రార్థనల నిర్వహణ విధానంపై వివాదం నెలకొంది. చర్చిలో పవిత్ర ప్రార్థనలు ఎలా నిర్వహించాలనే విషయంలో కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. ఆయన్ను ప్రజల పోప్ అంటారు. తరచూ సామాజిక అంశాలపైనా ఆయన స్పందిస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావించారు. కరుణ, మానవత్వం, ఆధ్యాత్మిక ధైర్యానికి ప్రతీకగా ఆయన గుర్తుండిపోతారంటూ ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు.



# తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు

## జపాన్ వ్యాపారవేత్తలకు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం..

**ఈ కబురు:**తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

**జపాన్ కంపెనీలకు సీఎం రేవంత్ ఆహ్వానం**

ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్ పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని సీఎం అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్ తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు.

తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలు ఉన్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు.

**30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం..**

హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు ఆర్ఆర్ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు.

ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

**వర్ల్డ్ ఎక్స్‌పో 2025 వేదికగా తెలంగాణ పెట్టుబడి అవకాశాల ప్రదర్శన**

జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పో 2025 వేదికగా తెలంగాణ రాష్ట్రం మరొక మైలురాయిని చేరుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో "తెలంగాణ రైజింగ్" ప్రతినిధి బృందం ఎక్స్‌పోలో పాల్గొని రాష్ట్ర పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పింది.

ముఖ్యమంత్రి వివిధ దేశాల పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమై, తెలంగాణలోని అపార పెట్టుబడి అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వ్యాపారవేత్తలతో స్నేహపూర్వక వాతావరణంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక విధానాలు, మౌలిక సదుపాయాలు, పాలన వ్యవస్థలను వివరించారు.

జపాన్ కంపెనీలకు తెలంగాణ ప్రభుత్వం తగిన ప్రోత్సాహక పథకాలను అందిస్తుందని, హైదరాబాద్ కేంద్రంగా గ్లోబల్ మార్కెట్‌కు ఉత్పత్తులు పంపించే అవకాశాన్ని వివరించారు. "హైదరాబాద్‌కు రండి, ఇక్కడ తయారీ చేపట్టండి. ప్రపంచానికి విస్తరించండి" అని సూచించారు.

ఫ్యూచర్ సిటీ, డ్రై పోర్ట్, ఎలక్ట్రిక్ వాహనాల హబ్, మూసీ రివర్ రీవైటలైజేషన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ వంటి రాష్ట్ర ప్రాజెక్టుల గురించి వివరించారు. జపాన్‌తో సాంకేతిక, మౌలిక, సాంస్కృతిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# కాలనీలో హాస్టళ్లు ఓయో హోటళ్లు వద్దు...



జిహెచ్ఎంసి కార్యాలయం ముందు కాలనీవాసుల ఆందోళన



ప్రజావాణిలో అధికారులకు పిర్యాదు చేస్తున్న కాలనీవాసులు

**జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన శ్రీరాంనగర్ వాసులు**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

నివాస సముదాయాల మధ్య ప్రైవేటు హాస్టళ్లు, ఓయో హోటళ్ల ఏర్పాటుతో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు సోమవారం శ్రీరామ్ నగర్ కాలనీ జేఏసీ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ముందు ప్రదర్శన నిర్వహించి, అనంతరం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ,బి,సి బ్లాక్ ల అసోసియేషన్ల ఆధ్వర్యంలో జేఏసీగా ఏర్పడి తమ సమస్యలపై జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. శ్రీరామ నగర్ కాలనీ పూర్తిగా రెసిడెన్షియల్ కాలనీ అని, కానీ కాలనీలో ప్రైవేటు హాస్టళ్లు, కో లివింగ్ హాస్టళ్లు, ఓయో హోటళ్లు నిర్వహిస్తున్నారన్నారు ఈ హాస్టళ్లు, హోటళ్ల కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలనీ అంతర్గత రహదారులను, ఫుట్ పాత్ లను ఆక్రమించి చిరు వ్యాపారాలు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, నిర్వహిస్తున్నారని... వీటి కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలనీ లోపలికి అంబులెన్స్, స్కూల్ బస్సులు, వాటర్ ట్యాంకర్లు వచ్చేందుకు ఇబ్బంది ఏర్పడుతుందని వాపోయారు. ప్రైవేటు హాస్టళ్లు, హోటళ్ల కారణంగా మౌలిక వసతుల సమస్యతోపాటు శాంతిభద్రతల సమస్య ఏర్పడుతుందని, వెంటనే హాస్టళ్లు, హోటళ్లను మూసివేయించాలని కోరారు. అంతకుముందు జిహెచ్ఎంసి కార్యాలయం ముందు సేవ్ శ్రీరామ నగర్ కాలనీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంనగర్ కాలనీ ఏ,బి,సి అసోసియేషన్ల సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బిహార్‌లో 'ఐఐటీ విలేజ్'.. జేఈఈ మెయిన్‌లో 40 మందికి పైగా ఉత్తీర్ణత



**ఈ కబురు:**జేఈఈ మెయిన్ ఫలితాలు ఇటీవల వెల్లడైన సంగతి తెలిసిందే. 2,50,236 మంది కనీస కటాఫ్ పర్సంటైల్ స్కోర్ సాధించి.. జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించారు. ఈ అర్హత సాధించిన వారిలో 40 మందికి పైగా ఒకే గ్రామానికి చెందినవారు కావడం గమనార్హం. బిహార్‌లోని గయ జిల్లాలో 'ఐఐటీ విలేజ్' గా పేరుపొందిన పత్వాటోలీ నుంచి వారంతా ఉత్తీర్ణత సాధించడం దేశం దృష్టిని ఆకర్షించింది. వారిలో 28 మంది వృక్ష సంస్థాన్ కోచింగ్ సెంటర్ నుంచి శిక్షణ పొందినవారే .

పత్వాటోలీ ప్రత్యేకత ఏంటి..?

ఈ గ్రామం 'ఐఐటీ విలేజ్'గా పేరు పొందడానికి అసలు బీజం 1991లోనే పడింది. ఆ ఊరి నుంచి ఆ ఏడాది జితేంద్ర పత్వా ఐఐటీలో సీటు సంపాదించారు. ఆ ఘనత సాధించిన తొలి వ్యక్తి ఆయన. తర్వాత ఆయన కెరీర్ పరంగా ఎదిగి, యూఎస్‌లో నివసిస్తున్నారు. కానీ తన మూలాలను మర్చిపోకుండా మిగతావారు తనలాగే ఎదగాలని, పేరిట ఒక ఎన్జీఓను స్థాపించారు. ఇక అప్పటినుంచి ఆ గ్రామంలోని ప్రతి ఇంట్లో ఐఐటీ పదం వినిపిస్తూనే ఉంది. 20వేల మంది గ్రామస్థులు ఉన్న పత్వాటోలీని గతంలో మాంచెస్టర్ ఆఫ్ బిహార్‌గా పిలిచేవారు. వస్త్ర పరిశ్రమలు, చేనేత పని చేసుకునేవాళ్లు ఎక్కువగా ఉండటంతో ఆ పేరు వచ్చింది. ఇప్పుడది ఇంజినీర్లకు నిలయంగా మారింది. ఇప్పటికీ అక్కడి కుటుంబాలు చేనేత పని మీదే ఆధారపడినప్పటికీ.. వారి పిల్లలు మాత్రం విద్యారంగంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు.

2013లో ఏర్పాటైన వృక్ష సంస్థాన్.. ఐఐటీల్లో చదవాలనుకునేవారికి ఉచిత కోచింగ్ అందిస్తోంది. గ్రాడ్యుయేట్లు అందించే నిధులతో మెటీరియల్స్ ఇస్తోంది. దిల్లీ, ముంబయిలో నివసించే వారు ఆన్‌లైన్ వేదికగా విద్యార్థులకు కోచింగ్ ఇస్తుంటారు. "చాలా కుటుంబాల్లో తమ పిల్లలను పట్టణాలకు పంపించి చదవించలేని పరిస్థితి ఉంది. అందుకోసమే మేం వృక్ష వేద చెయిన్‌ను ప్రారంభించాం. ఒక లైబ్రరీ మోడల్‌ను ఏర్పాటుచేశాం" అని వృక్ష వేద చెయిన్ ప్రెసిడెంట్ దుబేశ్వర్ ప్రసాద్ మీడియాకు వెల్లడించారు.

పదో తరగతి దాటి చదవడమే కష్టమైన పరిస్థితులున్న ఆ గ్రామంలో బాలికలు ఉన్నత విద్యవైపు వెళ్లడానికి అవకాశాలు పెరిగాయి. ఇప్పుడు అక్కడ విద్యార్థులు నీట్ వైపు మొగ్గుచూపుతున్నారు. ఇక తాజాగా జేఈఈ మెయిన్‌లో ఉత్తీర్ణత సాధించిన వారిలో 28 మంది వృక్ష సంస్థాన్‌లో కోచింగ్ తీసుకున్నారు.

# మద్యం ప్రియులకు షాక్ నేటి నుంచి మొదలు, 22 ఏళ్ల తర్వాత

**అసలే ఎండాకాలం.. రాత్రివేళ కాస్త మందు పుచ్చుకోకుంటే మందుబాబులకు నిద్ర రాదు. అలాంటిది మూడురోజుల పాటు మద్యం దుకాణాలు మూత పడనున్నాయి. ఇంతకీ కారణమేంటో తెలుసా? హైదరాబాద్ సిటీలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో పోలీసు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. రూల్స్‌ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.**



**ఈ కబురు:**హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఏప్రిల్ 21 (సోమవారం) సాయంత్రం 4 గంటల నుండి మొదలు ఏప్రిల్ 23 (బుధవారం) సాయంత్రం 6 గంటల వరకు మద్యం, వైన్ షాపులు మూతపడనున్నాయి. ఆ తర్వాత షాపులు ఓపెన్ కానున్నాయి.

**కంటిన్యూ మూడు రోజులు**

ఒక విధంగా చెప్పాలంటే మద్యం బాబులకు ఊహించని షాక్. కౌంటింగ్ జరిగే ఈనెల 25న మద్యం దుకాణాలు క్లోజ్ చేయాలని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. ఎండాకాలంలో పోలీసు అధికారులు ఆదేశాలు జారీ చేయడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. గడిచిన పదేళ్లలో ఈ తరహా ఎన్నికలు లేవని అంటున్నారు.

**22 ఏళ్ల తర్వాత ఎన్నిక**

దాదాపు 22 ఏళ్ల తర్వాత హైదరాబాద్ సిటీలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. దీంతో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఒకవిధంగా చెప్పాలంటే హైదరాబాద్ సిటీపై రాజకీయ పార్టీలు పట్టు సాధించడమే. బలమైన ఓటు బ్యాంకు ఉన్న ఎంఐఎం విజయంపై ధీమాగా ఉంది. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో తమ అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హసన్‌ని గెలిపించుకోవాలని చూస్తోంది. కచ్చితంగా విజయం సాధిస్తామని చెప్పకనే చెబుతోంది.

ఇప్పటివరకు బలంగా ఉన్న విపక్ష బీఆర్ఎస్ ఈ ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. బీఆర్ఎస్ నిర్ణయం బీజేపీకి కలిసి వస్తుందని అంటున్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ దూరంగా ఉండడంతో బీజేపీ ఆయా సీట్లను గెలుచుకుందని చెబుతున్నారు రాజకీయ విశ్లేషకులు.

**బీఆర్ఎస్‌ను నమ్ముకున్న బీజేపీ**

ఈ కబురు:బీఆర్ఎస్ డ్రాప్ కావడంతో బీజేపీ తెరపైకి వచ్చింది. ఆ పార్టీ తరపున గౌతమ్ రావును బరిలోకి దింపింది. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పోటీ ఇవ్వాలని డిసైడ్ అయ్యింది. మొత్తం 112 మంది ఓటర్లలో 81 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అందులో 31 మంది ఎక్స్అఫీషియో సభ్యులున్నారు.

ఎక్స్అఫీషియో సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎంఐఎం, బీఆర్ఎస్ 9 మంది ఎక్స్అఫీషియో సభ్యుల ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్‌కు 7, బీజేపీ 6 ఓట్లు ఉన్నాయి. ఈ లెక్కన బీజేపీ కేవలం బీఆర్ఎస్ ను నమ్ముకుందని అర్థమవుతుంది. ఈ ఎన్నికకు సంబంధించి ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 25న జరగనుంది.



ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్

## ప్రజావాణి పిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి : జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**ప్రజావాణి పిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి : జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో, జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్ గూడ, పఠాన్ చెరు సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలపై శేరిలింగంపల్లి జోన్ పరిధిలో మొత్తం 27 ఫిర్యాదులు అందాయి. జోనల్ కార్యాలయంలో 8, శేరిలింగంపల్లి సర్కిల్ లో 11, యూసఫ్ గూడలో 5, చందానగర్ లో 3 వినతులను స్థానికులు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని ఆదేశించారు.





ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

## చిరెక్ స్కూల్ లో ఉత్సాహంగా ఆర్ట్, డిజైన్ అండ్ సైన్స్ ఫెస్టివల్

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ లో స్పార్క్జ్ మెగా ఆర్ట్ అండ్ సైన్స్ ఫెస్టివల్ ను రెండు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 19, 20 తేదీలలో జరిగిన ఈ సైన్స్ ఫెస్టివల్ లో విద్యార్థులు, అధ్యాపకులు, కళాకారులు, శాస్త్రవేత్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నూతన ఆవిష్కరణలు ఆకట్టుకోగా, మ్యాజిక్, టాలెంట్ షోలతో అలరించారు. వినోదంతో కూడిన అభ్యాసం అనే థీమ్ తో ఈ స్పార్క్జ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఆర్ట్ అండ్ డిజైన్ సైన్స్ ను విద్యార్థులు అద్భుతమైన పద్ధతిలో ప్రదర్శించారు. విద్యార్థుల నేతృత్వంలోని సైన్స్ ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ రోబోటిక్స్ వర్క్‌షాప్‌లు, పెయింటింగ్ శైలులు కళారూపాలు, బంకమట్టి, కుండలు, డిజిటల్ ఆర్ట్ షోకేసులతో పాటు సాకర్, షూటింగ్ విలువిద్య వర్క్‌షాప్‌లు సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరాక్ ఇంటర్నేషనల్ క్యాంపస్ ప్రిన్సిపాల్ శాంచితా రాహా మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేందుకు స్పార్క్జ్ ఒక చక్కటి వేదిక అని అన్నారు. ఈ తరహా సైన్స్ ఫెస్టివల్ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు దోహదపడుతుందన్నారు. చిరెక్ సీఈవో డాక్టర్ పీటర్ మెక్‌లాఫ్లిన్ మాట్లాడుతూ స్పార్క్జ్ అనేది సబ్జెక్టుల వేడుకగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఆర్ట్ & డిజైన్ మ్యాథమెటిక్స్ శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం యొక్క వేడుక అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన పలు విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'లా' చేయాలనుకునే అభ్యర్థులకు గుడ్ న్యూస్




**ఈ కబురు:** లాసెట్ ధరఖాస్తు గడువు ఈనెల 15 వరకు ముగియగా దాన్ని ఈనెల 30 వరకు పొడిగించినట్లు కన్వీనర్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అయితే లేట్ ఫీజు లేకుండా ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. సోమవారం వరకు మూడేండ్ల లాసెట్‌కు 21,483, ఐదేండ్ల లాసెట్‌కు 6,326, పీజీ లాసెట్‌కు 2,556 దరఖాస్తులు వచ్చనట్లు అధికారులు తెలిపారు. జూన్ 6వ తేదీన లాసెట్ ప్రవేశపరీక్ష నిర్వహించనున్నారు.



## ప్రజా ప్రయోజనాలే ముఖ్యం

**ఎన్ఎస్ఈ ఐపీవోపై తుహిన్ పాండే**

**ముంబై:** ప్రజా ప్రయోజనాలను వాణిజ్య ప్రాధాన్యతలు అధిగమించేందుకు అనుమతించబోమని క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే స్పష్టం చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ(ఎన్ఎస్ఈ) పబ్లిక్ ఇష్యూ ప్రణాళికలపై పాండే తాజాగా స్పందించారు. ఈ అంశాన్ని నియంత్రణ సంస్థలు బలపరచవలసి ఉన్నట్లు సీఐఐ నిర్వహించిన కార్పొరేట్ పాలన సదస్సులో తెలియజేశారు.

వాణిజ్య లేదా లాభార్జన సంస్థలు ఎక్స్ఛేంజీలుగా ఆవిర్భవించేందుకు భారత్ అనుమతిస్తుందని, అయితే నియంత్రణ సంస్థలు మాత్రం సాధారణ ప్రజల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తాయని వివరించారు. ఈ అంశంలో సర్దుబాట్లకు అవకాశంలేదని వ్యాఖ్యానించారు. ఇదేవిధంగా స్టాక్ ఎక్స్ఛేంజీల మధ్య ఘర్షణలు తలెత్తితే పరిష్కరించడం సెబీ బాధ్యతగా పేర్కొన్నారు. కాగా.. ఎనిమిదేళ్లుగా ఎన్ఎస్ఈ ఐపీవో ప్రణాళికలు కొనసాగుతున్నాయి. ఇందుకు అనుగుణంగా ఈ ఏడాది మొదట్లో సెబీ అనుమతిని కోరింది. దీంతో ఎన్ఎస్ఈ ఐపీవోపై సెబీ ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. అన్నిరకాల సమస్యలనూ పరిష్కరించుకోవలసిందిగా ఎన్ఎస్ఈని ఆదేశించింది.

# రూ.500 నోట్లు చెక్ చేసుకోండి.. మార్కెట్ లో దొంగ నోట్లు



**ఈ కబురు;** 500 రూపాయల నోట్లు మీ దగ్గర ఉన్నాయా.. ఉంటాయి.. ఉండే ఉంటాయి. అయితే ఇప్పుడు మీరు ఓ పని అర్జంట్ గా చేయాలి. మీ దగ్గర ఉన్న 500 రూపాయల నోట్లను చెక్ చేసుకోండి.. అవి ఒరిజినల్ నోట్లా లేక దొంగ నోట్లా అని.. ఎందుకు అంటే.. మన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే నకిలీ నోట్ల విషయంలో అప్రమత్తం చేసింది. మార్కెట్ లో నకిలీ.. ఫేక్.. దొంగ 500 నోట్లు చెలామణిలో ఉండొచ్చు అని.. ఇటీవల కాలంలో ఎక్కువగా సంఖ్యలో దొంగ నోట్లు చెలామణిలోకి వచ్చి ఉండొచ్చు అంటూ దర్యాప్తు సంస్థలను సైతం హచ్చరిస్తూ ఆర్బీఐ అప్రమత్తం చేయటం విశేషం.

ఫేక్ నోట్లతో సామాన్యులను బురిడీ కొట్టిస్తున్నారు కేటుగాళ్లు. భారీగా చలామనిలోకి వచ్చినట్లు కేంద్రం గుర్తించింది. నకిలీ, ఒరిజినల్ నోట్లను గుర్తించడం కష్టంగా మారిందన్న కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. నకిలీ 500 నోట్ల విషయంలో ప్రజలను అప్రమ్తం చేసింది. నకిలీ నోట్లు అత్యంత నాణ్యంగా ఉన్నాయని, గుర్తించడం కష్టంగా మారిందని మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ పేర్కొంది. నోట్లను తీసుకునే ముందు క్షుణ్నంగా పరిశీలించి తీసుకోవాలని సూచించింది. నకిలీ నోట్ల చలామని విషయంలో డీఆర్ఐ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీ, ఎఫ్ఐయూ లను అప్రమత్తం చేసింది.

నకిలీ నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇం డియాలోని రిజర్వ్ అనే చోట 'E' అక్షరం బదులు 'A' ముద్రించారని పేర్కొంది. ఈ చిన్న ట్రిక్ తో అసలు, నకిలీ నోట్ల మధ్య తేడాలు గుర్తించవచ్చునని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీనిని జా గ్రత్తగా పరిశీలిస్తే తప్ప రూ.500 నోటు అసలుదా, నకిలీదా అని గుర్తించలేమని తెలిపింది. విషయంపై బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల ను అప్రమత్తం చేశామని తెలిపిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ
ఈ విషయంలో ప్రజలు కూడా ఈ తప్పును గుర్తించలేరని వెల్లడించింది. జాగ్రత్తగా ఉండాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని బ్యాంకులను, ఇతర సంస్థలను ఆదేశించింది.

### ఎలా గుర్తించాలి:

ఫేక్ నోట్ల విషయంలో ఒరిజినల్ ఏదో, ఫేక్ ఏదో గుర్తించలేని స్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా డిజిటల్ కరెన్సీకి అలవాటు పడిన జనం చేతుల్లో ఫిజికల్ కరెన్సీ చలామణి తగ్గిపోయింది. ఒకప్పుడు నోట్లను చేతులతో లెక్క పెట్టే వారు. ఎంత డబ్బు కావాలన్నా ఫిజికల్ గానే వాడేవారు. దీంతో ఎల్లప్పుడూ క్యాష్ ను లెక్క పెడుతూ ఉండటంతో జనాలకు క్యాష్ స్పర్ష ఈజీగా తెలిసేది. దీంతో ఫేక ఏదో.. ఒరిజినల్ ఏదో ఈజీగా అర్థమయ్యేది. చాలా మంది లెక్కపెడుతూనే తేడా అనిపిస్తే ఆ నోటును పక్కకు తీసేవారు. కానీ డిజిటల్ మనీ అలవాటు అయ్యాక క్యాష్ లెక్కించడం తగ్గిపోయింది. ఆన్ లైన్ ట్రాన్స్ ఫర్, ఫోన్ పే, గూగుల్ పే లాంటి యాప్స్ ద్వార డిజిటల్ వినియోగం పెరిగిపోయింది. దీంతో ఇప్పుడు క్యాష్ ను ఎక్కువగా ముట్టుకునే పరిస్థితే లేకుండా పోయింది. ఇక ఫేక్ మనీని గుర్తించడం కష్టంగానే మారిపోయింది. ఈ టైమ్ లో ఫేక్ నోట్లను గుర్తించడం ఎలాగో ఆర్బీఐ సూచనలు ఇచ్చింది.

నకిలీ నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇం డియాలోని రిజర్వ్ అనే చోట 'E' అక్షరం బదులు 'A' ముద్రించారని పేర్కొంది. ఈ చిన్న ట్రిక్ తో అసలు, నకిలీ నోట్ల మధ్య తేడాలు గుర్తించవచ్చునని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీనిని జా గ్రత్తగా పరిశీలిస్తే తప్ప రూ.500 నోటు అసలుదా, నకిలీదా అని గుర్తించలేమని తెలిపింది. విషయంపై బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల ను అప్రమత్తం చేశామని తెలిపిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ
ఈ విషయంలో ప్రజలు కూడా ఈ తప్పును గుర్తించలేరని వెల్లడించింది. జాగ్రత్తగా ఉండాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని బ్యాంకులను, ఇతర సంస్థలను ఆదేశించింది.



# ఏదీ వదలిపెట్టరు తుది గడువు మే 31

**ఆర్థిక సంవత్సరం 2025 ప్రారంభం నుంచి ముగింపు వరకు మీకున్న అన్నీ బ్యాంకు అకౌంట్లలో వ్యవహారాలు జమలు/ఖర్చులు.. అంటే క్రెడిట్‌లు/డెబిట్‌లు.. అన్నీ విశ్లేషించిన తర్వాత మీకు కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుస్తాయి.**

- ఏఏ ఆదాయం వచ్చింది?
- జమ ఆదాయమా కాదా?
- ఆదాయం అయితే దాని స్వభావం ఏమిటి?
- జీతమా.. అద్దె? వ్యాపారం మీద వచ్చిందా., వృత్తి వలన వచ్చిందా? క్యాపిటల్ గెయిన్స్ ద్వారా వచ్చిందా? ఇతర ఆదాయమా?
- ఆదాయం కాకపోతే దేని నిమిత్తం వచ్చింది?
- ఎవరు ఇచ్చారు? లేదా మీరే చెల్లించారా?
- వారి వివరాలు.. ఎవరు.. ఎందుకు, ఎలా కావాలి..? ఇక విషయానికొద్దాం..





ఇలా ఇదో పెద్ద జాబితా.. మీ ఖాతా.., ఏదీ వదలిపెట్టరు. 'పన్ను ఎగవేత' ప్లానింగ్‌కు తిలోదకాలు ఇవ్వాలి. సుందరకాండలో హనుమంతుల వారు సీతాదేవీ అన్వేషణలో నాలుగు అంగుళాల జాగా కూడా వదిలిపెట్టలేదు అలా ఉంటుంది డిపార్ట్‌మెంట్ వైఖరి. వారి వద్ద ఉన్న సమాచారం కాగితాల ప్రకారం కొన్ని వేల కోట్ల కాగితాలు.

బైనరీ కోడ్ యూనిట్లలో చెప్పాలంటే కిలో బైట్లు, మెగా బైట్లు, గిగా బైట్లు.., ఇన్ని బైట్లుంటే మన పాట్లు ఏమని చెప్పాలి? అరకొర సిబ్బందే కానీ కోరలు తీయించే సాధనాలు. వేగం, ఖచ్చితత్వం, భద్రత, నిజం, ఋజువుల సహితం సంకట పరిస్థితి. మళ్లీ అందులోనే ఆటవిడుపు. జాలి గడువు. హెచ్చరిక, బోధన, శోధన, మనకు రోదన. దీనికి తగ్గట్లుగా మనం కూడా అన్ని వ్యవహారాలూ ఆన్‌లైన్ చేస్తున్నాం. గురుత్వాకర్షణ శక్తి రాయి కిందకు పడినట్లు సమాచారం పడవలిసిన వారి చేతుల్లోనే పడింది. మనం బయట పడాలంటే 'విషయానికి' మన నిజాయితీ జతకట్టాలి.

చట్ట ప్రకారం ప్రతి బ్యాంకు దగ్గర ఉన్న కస్టమర్ పొదుపు ఖాతా (సేవింగ్ బ్యాంకు)లో జమలు.., నగదు ఖాతాలు, నగదు డిపాజిట్లు ఒక ఆర్థిక సంవత్సర కాలంలో రూ.10,00,000 దాటితే ఈ వ్యవహారాలన్నీ ఇన్‌కం టాక్స్ వారికి ఒక రిటర్న్ ద్వారా తెలియజేయాలి. డిపార్ట్ మెంట్ వారు జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ప్రతి జమ పంపాల్సిన అవసరం లేదు. కానీ సంవత్సర కాలం నగదు, జమ వెరసి మొత్తం ఎంతో తెలియజేయమన్నారు. ఆర్థిక సంవత్సరం మొత్తానికి సంబంధించి ఈ సమాచారం పంపుతారు. దానికి తుది గడువు తేదీ 31.5.2025.

ఇవన్నీ డిపార్ట్ మెంట్ కి చేరిన తర్వాత వారు ఒక పట్టిక తయారుచేస్తారు. ఇది మామూలు పట్టిక కాదు. మిమ్మల్ని పూర్తిగా పట్టించే పట్టిక. దీనినే ఏఐఎస్(యాన్యువల్ ఇన్‌కం స్టేట్ మెంట్) అంటారు. ఇందులో ఏమి ఉంటాయంటే జీతం, ఇంటి అద్దె, నగదు జమలు, రూ.50వేలు బ్యాలెన్స్ దాటిన ప్రతి బ్యాంకు అకౌంట్ నిల్వలు, నగదు చెల్లింపులు, క్రెడిట్ కార్డు వివరాలు, డెబిట్ కార్డు వివరాలు, డివిడెండ్లు, బ్యాంకు ద్వారా వచ్చిన వడ్డీ, మీరు చేసిన డిపాజిట్లు, డిపాజిట్ల మీద వడ్డీ, షేర్ల క్రయవిక్రయాలు, మ్యూచువల్ ఫండ్ల కొనుగోలు, అమ్మకాల వడ్డీ, చెక్కులతో ఏం కొన్నారో వివరాలు, ప్రావిడెంట్ ఫండ్ ద్వారా వచ్చింది, ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా వచ్చింది, ఇన్‌కం టాక్స్ రిఫండ్ మీద వచ్చిన వడ్డీ, అద్దె చెల్లింపులు, విదేశీ ప్రయాణ చెల్లింపులు, స్థిరాస్తి కొనుగోలు, అమ్మకాలు, విదేశాల నుంచి వచ్చిన డబ్బులు, ఇతర ఆస్తుల నుంచి వచ్చే అద్దెలు, లాటరీలు, గవర్నమెంట్ బాండ్లు, నాన్ రెసిడెంట్ల మీద వచ్చిన ఆదాయం, ల్యాండ్ అమ్మకాలు, ఆఫ్‌లైన్ డెబిట్లు, క్రెడిట్లు వ్యాపార ఆదాయం, వృత్తి మీద ఆదాయం, వ్యాపార ఖర్చులు, చిల్లర చెల్లింపులు, వాహన కొనుగోలు, ట్రస్ట్ మీద ఆదాయం..

## రూ.లక్షకు చేరిన బంగారం ధర..

# ఆల్ టైం హై

**దేశంలో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైకి చేరాయి. భారత లైవ్ మార్కెట్‌లో సోమవారం సాయంత్రానికి తులం బంగారం ధర రూ. లక్షను తాకినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈరోజు 10 గ్రాముల బంగారం రూ.2,350 పెరిగింది. అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం 3400 డాలర్లు దాటింది.**

**ప్రస్తుత ధరలు**

- హైదరాబాద్‌లో 24 కేరట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.99,660 వద్ద ఉంది.
- బెంగళూరులో రూ.99,860
- విశాఖపట్నంలో రూ.99,770
- చెన్నైలో రూ.99,740
- ఢిల్లీలో రూ.99,555



ఈ ధరల పెరుగుదలకు గ్లోబల్ ఆర్థిక అనిశ్చితులు, అమెరికాచైనా వాణిజ్య ఉద్రిక్తతలు, అమెరికన్ డాలర్ బలహీనత, సురక్షిత ఆస్తుల కొనుగోలు పెరగడం కారణాలుగా ఉన్నాయి. అంతర్జాతీయ స్పాట్ బంగారం ధరలు ఔన్స్‌కు 3,3913,404 డాలర్ల వద్ద ఉన్నాయి.

కాగా ఈరోజు ఉదయం దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి.

హైదరాబాద్, విజయవాడలలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 90,150 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 98,350 వద్ద నిలిచాయి. నిన్న స్థిరంగా ఉన్న పసిడి రేటు ఈ రోజు కూడా రూ. 700 (22 క్యారెట్స్ 10గ్రా), రూ. 770 (24 క్యారెట్స్ 10గ్రా) పెరిగింది. ఇదే ధరలు గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో కూడా కొనసాగుతాయి.

చైన్నైలో కూడా బంగారం ధరలు వరుసగా రూ. 700, రూ. 770 పెరిగింది. దీంతో ఇక్కడ 10గ్రా 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 90,150 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 98,350 వద్ద ఉంది.

దే
శ రాజధాని నగరంలో పసిడి ధరలు రూ. 9030 (10గ్రా 22 క్యారెట్స్), రూ. 98,500 (10గ్రా 24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే.. ఈ రోజు ధరలు వరుసగా రూ. 700, రూ. 770 ఎక్కువ.

## దిగ్గజ బ్యాంక్ కీలక నిర్ణయం

# మారిన ఏటీఎం ఛార్జీలు

**దిగ్గజ ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన.. కోటక్ మహీంద్రా బ్యాంక్ ఏటీఎం ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల అనుగుణంగానే ఈ ఛార్జీలను పెంచడం జరిగిందని స్పష్టం చేసింది. కొత్త ఛార్జీలు 2025 మే 1నుంచి అమలులోకి వస్తాయి.**



మే 1 నుంచి ప్రతి లావాదేవీకి రూ.23 వసూలు చేయనున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంక్ వెల్లడించింది. గతంలో ఈ ఛార్జ్ రూ. 21గా ఉండేది. ఈ ఛార్జీలు నెలవారీ ఫ్రీ విత్‌డ్రా లిమిట్ పూర్తయిన తరువాత మాత్రమే వర్తిస్తుంది. ఛార్జీల పెరుగుదల విషయాన్ని బ్యాంక్ ఇప్పటికే.. కస్టమర్లకు మెయిల్స్ ద్వారా పంపింది.

ఏటీఎంలలో నిర్వహించే ఆర్థిక లావాదేవీలకు, ఆర్థికేతర లావాదేవీళ్లకులకు & కోటక్ మహీంద్రా బ్యాంక్ మెషీన్లలో అయినా లేదా ఇతర బ్యాంకులకు సంబంధించిన మెషీన్లలో అయినా.. ఫ్రీ ఏటీఎం లావాదేవీల లిమిట్ దాటితే.. ఛార్జీలు వసూలు చేయడం జరుగుతుంది. బ్యాలెన్స్ చెకింగ్, మినీ స్టేట్‌మెంట్ వంటి వాటికోసం వరుసగా రూ. 8.50, రూ. 10 ఛార్జీలు వసూలు చేయనున్నారు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ ఏటీఎం నుంచి కస్టమర్ రోజుకు గరిష్టంగా రూ. 1,00,000 వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. అయితే ఈ సదుపాయం కోటక్ ఎడ్జ్, ప్రో, ఏస్ ఖాతాదారులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈజీ పే ఖాతాదారుడు రూ. 25,000 వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. మరికొన్ని డెబిట్ కార్డులను కలిగి ఉన్న కస్టమర్లు రూ. 50వేలు వరకు విత్‌డ్రా చేసుకునే సదుపాయం ఉంది.



## వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాలే..

**బ్యాంకింగ్, ఐటీ, ఆటో రంగాల్లో భారీ కొనుగోళ్లతో బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు వరుసగా ఐదో ట్రేడింగ్ సెషన్ లోనూ లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 855.30 పాయింట్లు లేదా 1.09 శాతం పెరిగి 79,408.50 వద్ద స్థిరపడింది.**

ఇక నిఫ్టీ కూడా 273.90 పాయింట్లు లేదా 1.15 శాతం పెరిగి 24,125.55 వద్ద ముగిసింది. టెక్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 4.91 శాతం వరకు లాభపడటంతో సెన్సెక్స్‌లోని 30 షేర్లలో 23 షేర్లు లాభాల్లో ముగిశాయి.

మరోవైపు నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 వరుసగా 2.50 శాతం, 2.21 శాతం లాభాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ వరుసగా ఐదు ట్రేడింగ్ సెషన్లలో 7.5 శాతం లేదా 5,562 పాయింట్లు లాభపడగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 ఇండెక్స్ 7.7 శాతం లేదా 1,726 పాయింట్లు పెరిగింది.



## భారీ విశ్వంభర రూ. 75 కోట్లతో గ్రాఫిక్స్

'విశ్వంభర' విజువల్స్ ప్రేక్షకులను అబ్బురపరిచేలా ఉండబోతున్నాయని తెలిసింది. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫ్యాంటసీ యాక్షన్ మూవీ 'విశ్వంభర'. వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఒక పాట మినహా ఈ సినిమా పూర్తయిందట. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ కూడా జరుగుతున్నాయి. కాగా ఈ సినిమాలోని గ్రాఫిక్స్ కోసమే రూ. 75 కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారని సమాచారం. హాలీవుడ్ సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. సో... విజువల్స్ పరంగా 'విశ్వంభర' ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది.



### కాజల్ సీన్లు డిలీట్.. ఇదేం చెత్త ఎడిటింగ్‌రా బాబూ..

## మంచి సీన్ కట్ చేశారు!

**బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ కు బ్యాడ్ టైమ్ నడుస్తోంది. తన ఖాతాలో వరుసగా డిజాస్టర్లు పడుతున్నాయి. అతడు నటించిన లేటెస్ట్ మూవీ సికందర్ కూడా బాక్సాఫీస్ వద్ద అట్టర్‌ఫ్లాప్‌గా నిలిచింది. ఏఆర్ మురుగదాస్ డైరెక్ట్ చేసిన ఈ మూవీలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది. కాజల్ అగర్వాల్ ముఖ్య పాత్ర పోషించింది.**

**కాజల్ సీన్ డిలీట్**

అయితే సినిమాలో కాజల్ సీన్ డిలీట్ చేశారంటూ నెట్టింట గగ్గోలు వినిపిస్తోంది. ఈ మేరకు ఓ సన్నివేశం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో ఏముందంటే.. అత్తింట్లో కాజల్ చనిపోవడానికి ప్రయత్నిస్తుంది. ఆమెను ఎలాగోలా కాపాడతారు. అయితే ఆమె మామ మాత్రం.. చనిపోవడానికి మా ఇల్లే దొరికిందా? అని నిందిస్తారు. ఈ చావేదో పుట్టింట్లో చావు అని శాపనార్థాలు పెడతారు. అప్పుడే అటుగా వెళ్తున్న సల్మాన్ ఇదంతా చూస్తాడు. పెద్ద డైలాగ్ చెప్తాడు. ఆడవారికి కావాల్సింది డబ్బు కాదని, మనమిచ్చే సపోర్ట్ అని చెప్పుకుంటూ పోతాడు.

**ఇంత చెత్త ఎడిటింగా?**

ఈ సీన్‌ను ఎక్స్ (ట్విటర్)లో చూసిన అభిమానులు.. 'అదేంటి? ఈ సన్నివేశం సినిమాలో లేదా? అందుకే డిజాస్టర్ అయింది, ఇది ఉండుంటే సినిమాకు ప్లస్సయ్యేది..', 'ఫస్ట్ డే సినిమా చూసినప్పుడు ఈ సన్నివేశాన్ని అలాగే ఉంచినట్లు గుర్తు.. ఇప్పుడు దాన్ని లేపేశారా?', 'జనాలు కచ్చితంగా చూడాల్సిన ఓ ముఖ్యమైన సన్నివేశాన్ని కట్ చేసి పడేస్తే ఎలా? ఇంత చెత్త ఎడిటింగ్ ఎందుకు?' అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సికందర్ సినిమా విషయానికి వస్తే.. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ మార్చి 30న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 21 రోజుల్లో రూ.110 కోట్ల మేర కలెక్షన్లు రాబట్టింది.

### బిగ్‌బాస్ ఫేం అమర్‌దీప్ కొత్త సినిమా షురూ



బిగ్‌బాస్ షోతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న నటుడు అమర్‌దీప్ చౌదరి కొత్త సినిమా 'సుమతీ శతకం' ఘనంగా ప్రారంభమైంది. సన్నీ లియోన్ నటించిన 'మందిర' చిత్రంతో విజయం సాధించిన విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో, కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంతో ఎం.ఎం. నాయుడు దర్శకుడిగా తొలి అడుగు వేస్తున్నారు. ఈ చిత్రంలో అమర్‌దీప్ చౌదరి, సైలీ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా అమరావతిలోని వైకుంటపురం విలేజ్ టెంపుల్‌లో ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తం కార్యక్రమంలో చిత్ర తారాగణం, సిబ్బందితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముహూర్తం షాట్‌కు క్లాప్ కొట్టగా, వెన్నా సాంబశివారెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. 'సుమతీ శతకం' కథను బండారు నాయుడు అందించగా, సుభాష్ ఆనంద్ సంగీతం సమకూరుస్తున్నారు. సినిమాటోగ్రఫీని హాల్‌స్వామి, ఎడిటింగ్‌ను సురేష్ విస్సకోట నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానుందని నిర్మాతలు ప్రకటించారు.



## మరాఠీ బ్యూటీతో లవ్‌లో పడిపోయిన 'రామ్'.. !

టాలీవుడ్ హీరో రామ్ పోతినేని (36) పెళ్లి గురించి ఇప్పటికే పలుమార్లు వార్తలు వచ్చాయి. తెలుగు పరిశ్రమలో మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్‌గా ఉండటం వల్లే ఆయనపై ఇలాంటి వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇలాంటి సమయంలో తనతో స్క్రీన్ షేర్ చేసుకున్న ఓ హీరోయిన్‌తో రామ్ ప్రేమలో పడిపోయాడని సోషల్‌మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఫోటోలను కూడా వారు షేర్ చేస్తున్నారు. సినిమా షూటింగ్ సమయంలో వారిద్దరూ బాగా దగ్గరయిపోయారని నెటిజన్లు చెప్పుకొస్తున్నారు.

మహారాష్ట్రకు చెందిన భాగ్యశ్రీ బోర్సే తో రామ్ పోతినేని ప్రేమలో పడిపోయాడని తెలుస్తోంది. సుమారు రెండు నెలల క్రితం కూడా వారు ప్రేమలో ఉన్నారనే ప్రచారం ఇండస్ట్రీలో వైరల్ అయింది. త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారని కూడా టాక్ వచ్చింది. తాజాగా ఓ హోటల్ గది నుంచి రామ్, భాగ్యశ్రీ వేర్వేరుగా ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. అయితే, అవి ఒకే గది నుంచి తీసినవని కొందరు గుర్తించారు. ఒకేచోట ఇద్దరూ కలిసే ఉన్నారని నెటిజన్లు కామెంట్ల రూపంలో తెలుపుతున్నారు. ఇప్పటికే ఇదీ రూట్‌లో విజయ్ దేవరకొండ, రష్మిక ఎలాగూ ఉన్నారని, ఇప్పుడు మరో కొత్త జంట వచ్చేసిందని అంటున్నారు. అయితే, ఇందులో ఎంతమాత్రం నిజం ఉందో తెలియాల్సి ఉంది. వారిద్దరిలో ఎవరైనా రియాక్ట్ అయ్యే వరకు ఈ ప్రచారాన్ని ఆపడం కాస్త కష్టమే అని చెప్పవచ్చు.

మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన ఈ 25 ఏళ్ల బ్యూటీ ఇప్పుడు రామ్ పోతినేనితో ఒక సినిమా చేస్తుంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విజయం తర్వాత మహేష్ బాబు. పి దర్శకత్వం వహిస్తున్న చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ ఫీల్ గుడ్ అండ్ క్రేజీ ఎంటర్‌టైనర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అయితే, ఈ సినిమా సమయంలోనే వారిద్దరి మధ్య మంచి స్నేహం ఏర్పడిందని సమాచారం. ఈ సినిమాతో పాటు విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ చిత్రంలోనూ భాగ్యశ్రీ నటిస్తుంది.





## ఏడువారాల మొక్కు.. రెండోవారానికే సినిమా ఆఫర్.. ఈ గుడి చాలా పవర్‌ఫుల్

**తొలి సినిమాతో హిట్టందుకోవడం కొందరికే సాధ్యమవుతుంది. కానీ ఈ బ్యూటీ ఏకంగా బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది. తనే కోర్ట్ మూవీ హీరోయిన్ శ్రీదేవి. ఈ కాకినాడ పిల్ల సోషల్ మీడియాలో రీల్స్ చేసి ఫేమస్ అయింది. ఆ పాపులారిటీతోనే కోర్ట్ సినిమా నుంచి పిలుపొచ్చింది. ఆడిషన్‌లో సెలక్ట్ అవడంతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది.**

**ఆ గుడికి వెళ్లాకే..**

అయితే కోనసీమ తిరుమలగా పిలుచుకునే వాడపల్లి వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లాకే తనకు కోర్ట్ సినిమా వచ్చిందంటోంది శ్రీదేవి. తాజాగా వాడపల్లి దేవాలయాన్ని సందర్శించి మొక్కులు కూడా సమర్పించుకుంది. ఆమె మాట్లాడుతూ.. మంచి సినిమా ఛాన్స్ రావాలని వాడపల్లి దేవుడిని కోరుకున్నాను. ఇందుకోసం ఏడువారాలపాటు ఆలయానికి వస్తానని మొక్కుకున్నాను.

**ఈ గుడిలో అనుకున్నవన్నీ జరిగాయి**

రెండోవారానికే నాకు కోర్ట్ సినిమా ఆఫర్ వచ్చింది. సినిమా కూడా చాలా పెద్ద హిట్టయింది. ఇప్పుడు ఏడువారాలు పూర్తయ్యాయి. ఒక పూజ చేయించుకునేందుకు ఆలయానికి వచ్చాను. ఇక్కడ ఏం అనుకున్నా నెరవేరుతుంది. నాకు చాలా మంచి జరిగింది. నేను కోరుకున్నవన్నీ జరిగాయి అని శ్రీదేవి చెప్పుకొచ్చింది. ఇంతకీ ఈ గుడి ఎక్కడుందంటే.. ఆంధ్రప్రదేశ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆత్రేయపురం మండలంలోని వాడపల్లిలో ఉంది.

**కోర్ట్ సినిమా విశేషాలు**

హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించిన చిత్రం కోర్ట్. ప్రియదర్శి, శివాజీ, రోహిణి, హర్షవర్ధన్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీతో రామ్ జగదీశ్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. నాని సమర్పణలో అతడి అక్క ప్రశాంతి తిపిర్నేని నిర్మించింది. విజయ్ బుల్గనిన్ సంగీతం అందించాడు. మార్చి 14న విడుదలైన ఈ మూవీ రూ.66 కోట్లు వసూలు చేసింది.

## హెయిర్ డ్రైయర్స్ కాదు.. ఆ కెప్టెన్‌కు గోల్డ్ కోటెడ్ ఐఫోన్ 16 ప్రో!



**హెయిర్ డ్రైయర్స్ కాదు.. ఆ కెప్టెన్‌కు గోల్డ్ కోటెడ్ ఐఫోన్ 16 ప్రో!**

**లాహోర్ కలేండర్స్ తమ కెప్టెన్ షహీన్ అఫ్రిది గోల్డ్ కోటెడ్ ఐఫోన్ 16 ప్రో అందించింది.**

పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025లో లాహోర్ కలేండర్స్ తమ కెప్టెన్ షహీన్ అఫ్రిది కి ఐఫోన్ అందించింది. ఇది బంగారు కోటెడ్ ఐఫోన్ 16 ప్రో కావడం విశేషం. కరాచీ కింగ్స్ తమ ఆటగాళ్లకు హెయిర్ డ్రైయర్లు, ట్రిమ్మర్లు అందజేయడంతో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే లాహోర్ తమ జట్టు సారథికి ఈ ప్రత్యేక బహుమతి అందించింది.

ఈస్టర్ సందర్భంగా లాహోర్ ప్లేయర్స్‌తో పాటు సహాయక బృందానికి కొన్ని బహుమతులు అందించింది. 24 క్యారెట్ బంగారు కోటెడ్ తొలి ఐఫోన్‌ను కెప్టెన్ షహీన్ అఫ్రిది అందుకున్నాడు.

"మా కెప్టెన్ విలువైన బహుమతి అందుకున్నాడు. దీన్ని ప్రత్యేకంగా అతడి కోసమే తయారు చేయించాం" అని లాహోర్ 'ఎక్స్' వేదికగా పంచుకుంది. అయితే.. షహీన్‌కు మాత్రమే ఈ ఐఫోన్ అందించడం అన్యాయమంటూ అదే జట్టులోని మరో ఆటగాడు హరీస్ రవూఫ్ వ్యాఖ్యానించాడు.

పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025లో లాహోర్ మూడు మ్యాచ్‌లు ఆడగా.. రెండు సార్లు విజయం సాధించింది. పీఎస్ఎల్ 2025లో రెండో స్థానంలో నిలిచింది. అయితే.. అంతకుముందు డ్రెస్సింగ్ రూమ్‌లో కరాచీ కింగ్స్ ఇంగ్లాండ్ క్రికెటర్ జేమ్స్ విన్స్‌కి హెయిర్ డ్రయ్యర్‌ను బహుమతిగా అందించింది. ఏప్రిల్ 16న లాహోర్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ హసన్ అలీ జట్టుకు ట్రిమ్మర్లు అందించింది. దీంతో విమర్శలు వెల్లువెత్తాయి.

# సొంతగడ్డపై చిత్తుగా ఓడిన కోల్‌కతా..

# గుజరాత్‌కు ఆరో విజయం

**కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను గుజరాత్ టైటాన్స్ చిత్తుగా ఓడించింది. ఈడెన్‌గార్డెన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 39 పరుగుల తేడాతో విజయం సాధించింది.**



**కోల్‌కతా:** ఐపీఎల్ 18 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ను గుజరాత్ టైటాన్స్ 39 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. ఈ సీజన్‌లో విజయాల పరంపర కొనసాగిస్తున్న గుజరాత్ ఆరో విజయం సాధించింది. తొలుత టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 159 పరుగులకే పరిమితం అయింది. ఆ జట్టులో కెప్టెన్ అజింక్యా రహానె (50: 36 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్స్) టాప్ స్కోరర్. ఆండ్రీ రస్సెల్ (21), రఘువంశీ (27*), రింకు సింగ్ (17) పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో రషీద్ ఖాన్ 2, ప్రసిద్ధ్ కృష్ణ 2, సిరాజ్, వాషింగ్టన్ సుందర్, సాయి కిశోర్, ఇషాంత్ శర్మ ఒక్కో వికెట్ తీశారు.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు శుభ్‌మన్ గిల్ (90: 55 బంతుల్లో 10 ఫోర్లు, 3సిక్స్‌లు), సాయి సుదర్శన్ (52: 36 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్) తొలి వికెట్ 114 పరుగులు చేసి మంచి శుభారంభం అందించారు. సుదర్శన్ 33 బంతుల్లో, గిల్ 34 బంతుల్లో హాఫ్ సెంచరీలు అందుకున్నారు. వీరిద్దరూ ఒకే ఓవర్‌లో అర్ధ శతకాలు అందుకోవడం విశేషం. గత మ్యాచ్‌లో చెలరేగిన జోస్ బట్లర్ (41*; 23 బంతుల్లో 8 ఫోర్లు) ఈ మ్యాచ్‌లోనూ విరుచుకుపడ్డాడు. రాహుల్ తెవాతియా (0) డకౌటయ్యాడు. షారుక్‌ఖాన్ (11*) పరుగులు చేశాడు. కోల్‌కతా బౌలర్లలో వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, రస్సెల్ తలో వికెట్ పడగొట్టారు.

# బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లు..

## ఆ ఇద్దరికి మళ్లీ చోటు.. తెలుగు కుర్రాడికి ఛాన్స్

**భారత క్రికెటర్లకు బీసీసీఐ గుడ్‌న్యూస్ చెప్పింది. సెంట్రల్ కాంట్రాక్ట్‌లను ప్రకటించింది. ఈసారి భారీగానే యువ ఆటగాళ్లకు కాంట్రాక్ట్‌లు దక్కడం విశేషం.**

భారత క్రికెట్ బోర్డు 202425 ఏడాదికి సంబంధించి సెంట్రల్ కాంట్రాక్ట్‌లను ప్రకటించింది. గత సంవత్సరం బీసీసీఐ ఆగ్రహానికి గురై కాంట్రాక్ట్‌ను కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌కు మళ్లీ చోటు దక్కింది. ఇక తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి అవకాశం వచ్చింది. మొత్తం 34 మంది క్రికెటర్లను నాలుగు కేటగిరీల్లో ఎంపిక చేసింది.

**గ్రేడ్ A+లో ఎవరంటే?**

కాంట్రాక్టుల్లో టాప్ కేటగిరీ అయిన గ్రేడ్ A+లో నలుగురికి అవకాశం వచ్చింది. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా ఇందులో ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.7 కోట్లను వేతనం ఇవ్వనుంది. బుమ్రా మినహా మిగతా ముగ్గురూ టీ20లకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. అయినా, టాప్ గ్రేడ్‌లోనే కొనసాగడం విశేషం.

**గ్రేడ్ Aలో వీరే..**

ఈ గ్రేడ్‌లో ఆరుగురు ప్లేయర్లకు చోటు దక్కింది. హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్య, మహ్మద్ షమీ, రిషభ్ పంత్ ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.5 కోట్ల చొప్పున భత్యాలు అందుతాయి.

**గ్రేడ్ Bలో ఎవరంటే?**

భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గ్రేడ్ B కాంట్రాక్ట్ వచ్చింది. అతడితోపాటు కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్‌కు ఛాన్స్ వచ్చింది. అయ్యర్‌ను గతేడాది కాంట్రాక్ట్ నుంచి తీసేసిన సంగతి తెలిసిందే. ఈ జాబితాలోని వారికి సంవత్సరానికి రూ.3 కోట్ల వేతనం వస్తుంది.



**గ్రేడ్ C జాబితా ఇదే..**

యువ క్రికెటర్లకు ఎక్కువగా ఈ జాబితాలోనే చోటు దక్కింది. టీ20ల్లో కీలకంగా మారిన వారిని ఎక్కువగా ఎంపిక చేయడం గమనార్హం. రింకు సింగ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ముకేశ్ కుమార్, సంజుశాంసన్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రజత్ పటీదార్, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, నితీశ్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, ఆకాశ్ దీప్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణాకు అవకాశం లభించింది. వీరికి ఏడాదికి రూ. కోటి చొప్పున చెల్లించనుంది.

## ఇది ఛారిటీ కాదు.. ఆ రెండు గోల్స్ ముఖ్యం: ఆర్ఆర్‌పై రాయుడు వ్యాఖ్యలు



**ఇది ఛారిటీ కాదు.. ఆ రెండు గోల్స్ ముఖ్యం: ఆర్ఆర్‌పై రాయుడు వ్యాఖ్యలు**

మెగా లీగ్‌లోకి అడుగుపెట్టాక విజేతగా నిలవడంపైనే ఏ జట్టైనా దృష్టిపెట్టాలని అంబటి రాయుడు వ్యాఖ్యానించాడు. రాజస్థాన్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలు ఆశ్చర్యం కలిగించినట్లు పేర్కొన్నాడు.

రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్‌పై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కీలక వ్యాఖ్యలు చేశాడు. వరుసగా రెండు మ్యాచుల్లో గెలవాల్సిన పరిస్థితుల నుంచి ఓటమి బాట పట్టడంపై ఆశ్చర్యం వ్యక్తంచేశాడు. అసలు మేనేజ్‌మెంట్ ఆలోచనా విధానం ఏంటో అర్థం కావడం లేదని.. ఐపీఎల్ వంటి మెగా టోర్నీలోకి అడుగు పెట్టినప్పుడు రెండే గోల్స్‌పై దృష్టిపెట్టాలని వ్యాఖ్యానించాడు. ఎక్కువగా యువకులపై ఇన్వెస్ట్ చేయడం మంచిదే కానీ టోర్నీల్లో గెలవడం కూడా ముఖ్యమని పేర్కొన్నాడు.

"ఎప్పుడు రాజస్థాన్ రాయల్స్‌ను చూసినా నాకొక ప్రశ్న తలెత్తేది. ఎందుకు ఎక్కువగా యంగ స్టర్స్ మీదనే సంవత్సరాలుగా ఇన్వెస్ట్ చేస్తున్నారని అనుమానం ఉండేది. దానివల్ల ఏం సాధించారు? తొలి సీజన్ మినహా.. 17 ఏళ్ల నుంచి విజేతగా నిలవలేదు. ఒకవేళ ఇదే వారి బలమని భావిస్తే అది ప్రదర్శన రూపంలో బయటకు రావాలి. అలా రాకపోతే పరిస్థితి ఇలానే ఉంటుంది. కానీ, ఇది ఛారిటీ కాదు. మనం ఇక్కడ పోటీ పడటానికి వచ్చాం. ఐపీఎల్ టైటిల్‌ను గెలవడానికి ప్రయత్నించాలి. ప్రతి జట్టూ ఇదే ఫార్ములాతో బరిలోకి దిగుతాయి. ఐపీఎల్ వంటి పెద్ద లీగుల్లో కుర్రాళ్లకు అవకాశం ఇవ్వడం మంచిదే. కానీ, విజయాలపైనా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది" అని రాయుడు వెల్లడించాడు. దీనికి మాజీ క్రికెటర్ మార్క్ బౌచర్ కూడా రాయుడు వ్యాఖ్యలను సమర్థించాడు. జట్టు కోసం ఏ స్థానంలోనైనా ప్లేయర్లు ఆడేందుకు సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించాడు.

రాయుడుపై బ్యాన్.. మేం సెమీస్‌లో ఓడాం: ధావన్ అంబటి రాయుడు, శిఖర్ ధావన్ కలిసి దేశవాళీలో ఆడారు. ఈసందర్భంగా గత జ్ఞాపకాలను ధావన్ గుర్తు చేసుకున్నాడు. "అండర్ 19 క్రికెట్‌లో అంబటి రాయుడు గొప్ప ప్లేయర్. అండర్ 19 వరల్డ్ కప్‌లో అతడు మా కెప్టెన్. కానీ, సెమీస్‌కు ముందు రాయుడుపై నిషేధం పడింది. ఆ మ్యాచ్‌లో మేం ఓడిపోయాం" అని ధావన్ వెల్లడించాడు. దీనికి రాయుడు, ఆకాశ్ చోప్రా నవ్వేశారు. 2019 సీనియర్ల వన్డే వరల్డ్ కప్ జట్టులోకి రాయుడుకు అవకాశం దక్కలేదు. టీమ్ఇండియా సెమీస్‌లోనే ఓటమిపాలైన సంగతి తెలిసిందే. అప్పుడే విజయ్ శంకర్‌ను రాయుడు 'త్రీడీ' ప్లేయర్ అంటూ కామెంట్లూ చేశాడు.

# పంజాబ్ ఓటమి.. ట్రోల్స్‌పై శ్రేయస్ సోదరి స్ట్రాంగ్ కౌంటర్

**ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు మూడో ఓటమి ఎదురైంది. దీంతో ఆ జట్టు సారథి శ్రేయస్ అయ్యర్ సోదరికీ నెట్టింట ట్రోలింగ్ తప్పలేదు.**

శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలోని పంజాబ్ కింగ్స్‌కు తన సొంతమైదానం ముల్లాన్‌పూర్‌లో ఓటమి ఎదురైంది. అన్ని విభాగాల్లో రాణించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రివేంజ్ తీర్చుకుంది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీపై పంజాబ్ గెలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు శ్రేయస్ సేనపై విజయం సాధించడంతో ఆర్సీబీ అభిమానుల సంబరాలు ఆకాశాన్నంటాయి. ఈ క్రమంలో తనపై సోషల్ మీడియా వేదికగా తనపై ట్రోలింగ్ జరిగిందని శ్రేయస్ అయ్యర్ సోదరి శ్రేష్ట అయ్యర్ పేర్కొన్నారు. అయితే, ఆ ట్రోలర్లకు ఘాటుగానే తనదైన శైలిలో ఘాటు రిప్లయ్ ఇవ్వడం గమనార్హం.

"జట్టుకు మద్దతుగా నిలిచినందుకు కుటుంబాన్నే తప్పుబట్టే కొందరిని చూస్తుంటే చాలా బాధేస్తోంది. మరీ కిందిస్థాయికి దిగజారాల్సిన అవసరం ఏముంది? నా వైపు వేలెత్తి చూపే వారి మైండ్‌సెట్‌ను చూస్తుంటే నవ్వు తెప్పించడమే కాకుండా.. ఒక్కోసారి ఇబ్బందికరంగానూ ఉంది. నేను చాలా మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూశాను. అయితే, మీరు మాత్రం వెనకుండి ట్రోలింగ్ చేయడంలోనే బిజీగా ఉన్నట్లు ఉన్నారు. మీరు వాస్తవాలను పట్టించుకుంటారని అనుకోవడం లేదు" అని పోస్టు చేశారు.

**ఈ మద్దతు ఎప్పటికీ ఆగదు..**

"మీరు ఎంత విమర్శలు చేసినా నా సోదరుడికి, అతడు ఆడే జట్టుకు నా మద్దతు కొనసాగుతూనే ఉంటుంది. మీ అవాస్తవ విమర్శలు నన్నేమీ చేయవు. విజయం లేదా ఓటమి ఏదైనా సరే ఎల్లవేళలా నా మద్దతు వారికి ఉంటుంది. ఈసారి పంజాబ్‌కు కలిసిరాలేదు. క్రీడల్లో ఓటములు సర్వసాధారణం. ఆన్‌లైన్‌లో ద్వేషాన్ని టైప్ చేయడం కంటే ఇంకేదైనా చేసి ఉంటే బాగుండేది. మీరు చేయలేదని చేస్తోన్న వ్యక్తి కోసం వచ్చేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి" అని శ్రేష్ట పోస్టు పెట్టారు.







## ఆ ఇద్దరినీ కామెంట్రీ బాక్స్‌లోకి అనుమతించొద్దు

# బీసీసీఐకి క్యాబ్ విజ్ఞప్తి

**తమ మైదాన క్యూరేటర్‌పై వ్యాఖ్యలు చేసిన కామెంటేటర్లపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తంచేసింది.**

ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇటీవల జరిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ , పంజాబ్ కింగ్స్ మ్యాచ్ అనంతరం అజింక్య రహానే మాట్లాడుతూ.. పిచ్ మీద ఆడటానికి ఇరు జట్లలోని ఆటగాళ్లు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపాడు. ఇదే విషయంపై మ్యాచ్ వ్యాఖ్యాతలు హర్షా భోగ్లే, సైమన్ డౌల్ సైతం అసహనం వ్యక్తంచేశారు. వారి వ్యాఖ్యలపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ స్పందిస్తూ.. తమ మైదానం క్యూరేటర్‌పై వ్యాఖ్యలు చేసిన కామెంటేటర్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచులకు హర్షా భోగ్లే, సైమన్ డౌల్‌ను అనుమతించొద్దని.. మ్యాచ్‌లపై వారు కామెంటరీ చేయకుండా నిషేధించాలని బీసీసీఐని కోరింది. ఈమేరకు లేఖను అందజేసినట్లు క్యాబ్ పేర్కొంది.

**అయితే ఈ విషయంలో క్యాబ్ క్యూరేటర్ ముఖర్జీకి మద్దతుగా నిలిచింది. అతను ఏ తప్పు చేయలేదని.. వేదిక వద్ద సిద్ధం చేయాల్సిన పిచ్ స్వభావాన్ని ఏ ఫ్రాంచైజీ నిర్దేశించలేదనే బీసీసీఐ రూల్ బుక్‌ను మాత్రమే అనుసరిస్తున్నాడని పేర్కొంది. క్యాబ్ విజ్ఞప్తిపై బీసీసీఐ నుంచి ఇంకా అధికారిక స్పందన రానప్పటికీ.. సోమవారం ఈడెన్ గార్డెన్స్‌లో ఆతిథ్య కేకేఆర్.. గుజరాత్ టైటాన్స్‌తో తలపడనున్న ఐపీఎల్ మ్యాచ్‌పై హర్షా భోగ్లే, సైమన్ డౌల్ వ్యాఖ్యానించే అవకాశం లేదని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. IPL 2025 ఫైనల్ మ్యాచ్ కూడా మే 25న ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది.**

ఫ్రాంచైజీ డిమాండ్ల ప్రకారం పిచ్‌లు సిద్ధం చేయడంలో హోం క్యూరేటర్ సహకారం లేకపోతే అజింక్య రహానే నేతృత్వంలోని ఫ్రాంచైజీ కొత్త హోమ్ గ్రౌండ్‌ను చూసుకోవాలని డౌల్ సూచించారు. స్వరాష్ట్రం కోసం ఆడుతున్న జట్టు ఏం కోరుకుంటుందో కూడా క్యూరేటర్ పట్టించుకోకపోతే... ఫ్రాంచైజీని వేరే చోటికి తరలించాలని ఆగ్రహం వ్యక్తంచేశాడు. క్యూరేటర్ పని కేవలం ఆటపై అభిప్రాయాన్ని తెలియజేయడం మాత్రమే కాదని.. అందుకోసం ఆయనకు డబ్బులు చెల్లించట్లేదని డౌల్ అన్నాడు. హర్షా భోగ్లే సైతం పిచ్ విషయంలో అసహనం వ్యక్తంచేశాడు. వారు తమ సొంత మైదానాల్లో ఆడుతుంటే.. వారికి ఉపయోగపడేలా ట్రాక్‌లను సిద్ధం చేయాలన్నాడు.